# ఏ. పి. ఎస్. ఆర్. టి. సి.



(రచయిత)

* రచన: "రవి క్రిష్" *

పిక్నిక్ కు అంతా అరకువేలి వేసుకున్నాం. ప్రకృతి అందం, చల్లని వాతావరణం, చూడ దగ్గ బొర్రా కేవ్స్ ఉంటాయని కేశవరావు చెప్పుంటే వినడమేగాని ఎవ్వరూ వెళ్ళలేదు. ఆ అదృష్టం ఈ రోజు వచ్చినందుకు సంతోషించాను. వెళ్ళేటప్పుడు R. T. C. బస్సు మీద వెళ్ళి, వచ్చేటప్పుడు ట్రైన్ మీద రావాలనుకున్నాం. అనుకున్నట్లుగానే. ఆదివారం, మరో మూడు రోజులు సెలవు పెట్టి బయలు దేరాం.

అంతా కలసి వైజాగ్ లో సాయంత్రం నాలు గంటలు ప్రాంతంలో బస్సెక్కాం. అంతా సంతోషంగానే ఉన్నాం. రగ్గులు, స్వెటర్లు మొదలగు చలికి ఆయుధాలు పట్టుకున్నాం. ఓ ఫ్లాష్ కలర్ కెమారా కూడా; ఎస్. కోట దాటి ఘాట్ రోడ్ కొచ్చాం. వంకీలు తిరుగుతున్న బస్సు, చుట్టూ కొండలు చూడ్డానికి ఆనందంగా ఆహ్లాదంగా ఉంది.

అంతలోనే ఏమొచ్చిందో ఏమో సడన్ గా బస్సు ఆగింది ఈ కొండల మధ్య. ఎందుకాగిందో అర్థంకాక, ఆశ్చర్యంగానే అడిగాం.

''బస్సు ఇంజన్ పాడయింది.'' డ్రయివర్ చెప్పాడు.

''బాగుచెయ్యండి'' అన్నాను.

''మేం రిపేర్ చెయ్యం. అయినా ప్రయత్నిస్తాను'' అంటూ డ్రైవర్ ఇంజనిప్పాడు.

చలిగాలి, పగతీర్చుకున్నట్టు వీస్తుంది. అంతా బస్సులోకి వెళ్ళి కిటికి అద్దాలు మూసి కూర్చున్నాం. ఎంతకీ బాగుపడ్డల్లేదు.

రమణమూర్తి కోపంతో, కండక్టర్ దగ్గరకు వెళ్ళి, ''ఈ బస్సు మమ్మల్ని గమ్యం చేరుస్తుందా?, లేక వల్లకాటికి తీసుకెళుతుందా?'' అడిగాడు - చలిగాలి బాధతో!

''ఏమో చెప్పలేం. ఇది బాగైతే అరకు వెళుతుంది.'' శ్రీహరి మండిపడ్డాడు. మా ట్రూప్ లో శ్రీహరి అతికోపస్థుడు. కొంతసేపు రుసరుసులాడి —''పోని తరువాత బస్సు ఎన్నింటికొస్తుంది?'' మళ్ళీ రమణమూర్తి అడిగాడు.

''మరో అరగంటకు రావాలి! ఏమైనా లేటు అయితే చెప్పలేం. ఇంకా లేటయితే ఎస్. కోటలో నైట్ హాల్టు'' చెప్పాడు—

గంట - రెండు, మూడు గంటలైంది. నెక్స్ట్ బస్సొచ్చేటట్లు లేదని నిర్ధారించుకున్నాం. రగ్గులు తీసి, స్వెటర్లు తీసి కప్పుకున్నాం. అంతా బస్సును తిట్టుకు కూర్చున్నాము. కఠిన చీకటి, భయంకరమైన అరుపులు. పిల్లలు భయంతో ఏడుస్తున్నారు. ఆకలి ఓ వైపు, భయం, చలి మరో

వైపు నరకయాతన అనుభవించాం. ఎలాగైతే నేం తెల్లారింది.

డ్రైవర్ మళ్ళీ ప్రయత్నించాడు. బాగైయింది. అంతా సంతోషించాం. కానీ ఒక్క నిమషమే! డ్రైవర్ బస్సుని రివర్సు చేసాడు. అంతా ఆశ్చర్య పోయాం. అడిగాం కోపంగా.

"నైట్ హాల్టు చేసి, మళ్ళీ విశాఖ మధ్యాహ్నం 12 గంటలకు చేరాలి! మళ్ళీ ఇప్పుడు అరకు వెళ్ళి రావాలంటే సాయంత్రంకు వైజాగ్ చేరుకుంటాం; ఇంత ఆలస్యం చేస్తే రూల్సు ఒప్పుకోవు. తెల్లవారికి ఫస్టు బస్సు వస్తుంది, దానిలో ఎక్కండి!" చెప్పాడు. మా కోపం ఇంతా అంతా కాదు. కొద్దిసేపు వాదించుకున్నాం. లాభం లేకపోయింది. "మా డబ్బు వాపస్ ఇవ్వండి!" రమణమూర్తి అడిగాడు.

"టికట్టు కొనింతర్వాత తిరిగి డబ్బు లివ్వం" అన్నాడు. మళ్ళీ కొంతసేపు రభస జరిగింది. మాతో వాదించలేక బస్సెక్కి లాగించారు. మా వళ్ళు మండింది. వాళ్ళు అలా వెళ్ళి పోతుంటే ఏమీ చెయ్యలేక పోయాం!

"ఆర్టీసీ అన్యాయం నశించాలి."

"ఏపి. ఎస్. ఆర్టీసి డౌన్, డౌన్."

కోపంగా అరిచాం, అంతకన్నా ఏం చెయ్య లేక.

ఎల్లప్పుడూ.........
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.

ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.






"ఆది దంపతులు"

ప్రముఖ నటి జయసుధ సొంతంగా జె. యస్. కె. కంబైన్స్ పతాకంపై డాక్టర్ అక్కినేని కథా నాయకుడుగా దర్శకరత్న దాసరి నారాయణరావు దర్శకత్వంలో నిర్మిస్తున్న నవరసభరిత కథా వర్ణ చిత్రం "ఆది దంపతులు" షూటింగ్ పూర్తి చేసుకొని తుది మెరుగులు దిద్దుకుంటుంది.

"పార్వతీ-పరమేశ్వరులను ఆది దంపతులు" అని అంటారు. పార్వతీ - పరమేశ్వరులులా నిత్యం కళకళలాడుతూ కన్పించే దంపతులను ఆది దంపతులంటే వీళ్లే! ఇలాగే వుంటారు కామోల్సు అని అనుకుంటూ వుంటాము. తమకు తాము అర్పించుకొని అందరి కోసం.... అందరు మంచిగా వుండాలనుకునే ఆశయంతో "ఆది దంపతులు" చిత్రంలో ఓ జంట కన్పిస్తారు. ఈ జంట జీవితంలో ఎక్కడో ఓ చోట ప్రతి మనిషికీ తారస పడుతుంటారు. ఈ చిత్రంలో కన్పించే ప్రతి సన్నివేశం, ప్రతి యింటా జరుగుతున్నట్లు కళ్ళకు కట్టినట్టు కన్పిస్తుంది. అక్కినేని నాగేశ్వరరావు తన నటనా జీవితంలో "ప్రేమాభిషేకం" చిత్రం తర్వాత మళ్ళీ అంతటి చక్కని పాత్రలో యీ చిత్రంలో నటించారు. నటిగా జయసుధకు ఎంతో పేరును తెచ్చే చిత్రం "ఆది దంపతులు".

అక్కినేని, జయసుధ, దాసరి నారాయణరావుల కాంబినేషన్‌లో ఇప్పటికి 9 చక్కని చిత్రాలు విడుదలై విజయాన్ని సాధించాయి. 10వ చిత్రంగా ఓ చక్కని ఆణిముత్యం లాంటి చిత్రంగా రూపు దిద్దుకుంటున్న "ఆది దంపతులు" షూటింగ్ డబ్బింగ్ కార్యక్రమాల్ని పూర్తి చేసుకుంది, మే 12 నించి రీ రికార్డింగ్ ప్రారంభమైంది. మే 20 లోగా ఫస్ట్ కాపీ వస్తుంది. మే నెలాఖరు కానీ, జూన్ మొదటి వారంలో కానీ చిత్రం విడుదల కానున్నది.